# 16

# ఐతియోపియా: కోతకు ముందే కోసివేయబడింది

## (యెషయా 18)

ఐతియోపియకు (లేదా కూషుకు) మరియు అనేకులకు యెషయా అందిస్తున్న ప్రవచనం, అష్షూరును ఎదుర్కోడానికి యితరులతో సంధిచేసి చేయికలపవద్దని యూదాకు యెషయా యిస్తున్న ప్రవచనాత్మక గట్టి హెచ్చరిక. తగిన సమయంలో దేవుడు అష్షూరును శిక్షిస్తాడు. అది అన్య దేశాలయిన ఐతియోపియా లాంటి దేశాలవలన రాదు. అష్షూరు మీదికి దండెత్తుటకు సంధి కుదుర్చుకోవలసిందిగా అడుగుటకు యూదాకు దూతలు, రాయబారులు పంపబడినారు. అష్షూరుతో సంధి సంబంధాలు ఏర్పాటు చేసుకోడానికి ఆహాజును ఎలా నిరాకరించారో అదే మాదిరిగా యూదా కూడా అదే మాదిరిగా అష్షూరుతో చేయికలపడానికి ప్రవక్త ఒప్పుకోలేదు. అతడు ఐతియోపియులతో ఏమి చెప్పినాడంటె, వారు వారి దేశానికి తిరిగి వెళ్ళి దేవుడు అదునైన కాలంలో, సమయంలో వారిని యుద్ధానికి ఆహ్వానించి తేనే ఆ యుద్ధం చేస్తాడో ఆ దేవుని యుద్ధం కోసం వేచి యుండమన్నాడు. ఆ విధంగా చేయడంవల్ల, వారెంతగానో ఆనంద భరితులగునట్లుగా దేవుని స్తుతించునట్లుగా దైవికమైన విజయాన్ని వారు చవిచూడగలరు.

కూషు నైలునదికి దక్షిణ వైపుగా యున్నది. అనగా ఐగుప్తుకు ప్రక్కనే ఆదికాండము 2:10-14లో ప్రస్తావించబడిన గీహోను నది కూషు దేశంనుండి పారుచున్నది. మోషే కూషూ దేశస్తురాలిని పెండ్లి చేసుకొన్నాడు, అలా చేయడం వల్ల మిర్యాము, అహరోనులకు మనస్తాపం కలిగింది (సంఖ్యాకాండము 12:1).

ఆ ప్రాంతం కూడా ఐతియోపియా అని పిలువబడింది (కీర్తనలు 87:4; యిర్మీయా 46:9; ఆమోసు 9:7 చూడు) లేఖనభాగాల్లోని ఐతియోపియాకు, అదే పేరు మీద పిలువబడుచున్న ఐతియోపియాకువున్న సరిహద్దులు ఎల్లలు లేవు. ఈ రోజువున్న ఐతియోపియాకంటె అది పెద్దది.

ఆ తర్వాత వచనాల్లో పేర్కొనబడిన వాటినిబట్టి అది ఐగుప్తురాజుల ఇరువది ఐదవ తెగకు లేక జాతికి చెందిన వారు. వారు క్రీ.పూ. 713లో పరిపాలించడానికి ప్రారంభించినవారు. షబాకో అనే కూషువాడు పై, క్రింది ఐగుప్తును తిరిగి సంయుక్తం చేశాడు. ఆ తర్వాత సారాన్ II అనే అష్షూరు[1] వాని పైకి తిరగబడడానికి శక్తి సామర్థ్యాలు సంపాదించుకున్నాడు.

> ఓహో కూషు నదుల అవతల తటతట కొట్టుకొనుచున్న రెక్కలుగల దేశమా!
> అది సముద్రమార్గముగా జలములమీద జమ్ము పడవలలో రాయబారులను పంపుచున్నది
> -వేగిరపడు దూతలారా, యెత్తయినవారును నునుపైన చర్మముగలవారునగు జనమునొద్దకు
> దూరములోనున్న భీకరజనమునొద్దకు పోవుడి.
> నదులు పారుచున్న దేశముగలవారును దౌష్టికులై జనములను త్రొక్కు చుండువారునగు

జనము నొద్దకు పోవుడి.
పర్వతములమీద ఒకడు ధ్వజమెత్తునప్పుడు లోక నివాసులైన మీరు
భూమిమీద కాపురముండు మీరు చూడుడి
బాకా ఊదునప్పుడు ఆలకించుడి.

"ఓహో కూషు నదుల అవతల తటతట కొట్టుకొనుచున్న రెక్కలుగల దేశమా!" (1 వచనం) అనే మాట ఆ దేశంలోవున్న అనేక క్రిమి కీటకాలకు సూచనగా యున్నది. J. Alec Motyer గారు "విశ్రాంతి విరామం లేని ఒక ప్రపంచాన్నే యిది కలిగియున్నది"[2] అంటున్నాడు.

2వ వచనములో చెప్పబడిన "జమ్ము పడవలు" అనాది కాలంలో ఆ ప్రాంతంలో వాడుకలోవున్నవి. ఆ రోజుల్లో ఈ జమ్ము నైలునది తీరంలో పెరిగేది. అంతగా అది అతి తక్కువ ఖరీదైన కాగితాన్ని తయారు చేయుటకు వాడబడేది. వేగిరపడు దూతలు, దేవుని యొక్క సార్వభౌమత్వాన్ని అందుకు గల ఋజువును లోకం చూచునట్లుగా చేయడానికి పంపించబడినారు. ఈ ఐతియోఫియులు ఎలా వర్ణించబడినారంటే "అది సముద్ర మార్గముగా జలములమీద జమ్ము పడవలలో రాయబారులను పంపుచున్నది – వేగిరపడు దూతలారా, యెత్తయినవారును, నునుపైన చర్మముగలవారునగు జనమునొద్దకు దూరములోనున్న భీకర జనమునొద్దకు పోవుడి. నదులు పారుచున్న దేశముగలవారును దాష్టికులై జనములను త్రొక్కు చుండువారునగు జనమునొద్దకు పోవుడి" (2 వచనం). క్రీ.పూ. ఐదవ శతాబ్దంలో హెరిడోటస్, అనే చరిత్ర కారుడు వీరిని గురించి వర్ణిస్తు యిలా అన్నాడు, "ఎంతో ఎత్తరులు, భూమిమీద వున్నవారందరికంటె అందమైనవారు"[3] అన్నాడు. వారు ఐగుప్తులో అతి శక్తివంతమైన తెగను స్థాపించారు, అయినప్పటికి అది ఏబది సంవత్సరాలు మాత్రమే నిలిచింది (712–663 క్రీ.పూ.).[4]

దేవుని సన్నిధి గురించి ప్రకటించడానికి "ఒక ధ్వజము ఎత్తవలసియున్నది, బూరవూదవలిసియున్నది" (3 వచనం). ఈ "ధ్వజము" ఎత్తబడడం దీనికంటె ప్రజలను సమకూర్చడానికి సేనలను సమాయత్తం చేయడానికి (5:26; 11:12) ఈ బూరధ్వని ప్రజలు ధ్వజము వైపుకు పురోగమించవలసిందిగా పురమాయిస్తుంది (యెహోషువ 6:4 చూడు). ఇది సంక్షిప్తంగా యిలా చెప్పబడింది. "ఇదిగో ప్రపంచంలోని ప్రజలారా, భూమిపై నివసించువారలారా" దేవుని తీర్పును గమనించండి.

యెహోవా నాకీలాగు సెలవిచ్చియున్నాడు
–ఎండ కాయుచుండగాను వేసవికోతకాలమున మేఘములు మంచు కురియుచుండగాను
నేను నిమ్మళించి నా నివాసస్థలమున కనిపెట్టుచుందును.
కోతకాలము రాకమునుపు పువ్వు వాడిపోయిన తరువాత ద్రాక్షకాయ ఫలమగుచుండగా
ఆయన పోటకత్తుల చేత ద్రాక్షతీగెలను నరికి వ్యాపించు లతాతంతులను కోసివేయును.
అవి కొండలలోని క్రూరపక్షులకును భూమిమీదనున్న మృగములకును విడువబడును
వేసవికాలమున క్రూరపక్షులును శీతకాలమున భూమిమీదనున్న మృగములును వాటిని తినును.
ఆ కాలమున ఎత్తయినవారును నునుపైనచర్మముగలవారును
దూరములోనున్న భీకరమైనవారును నదులు పారు దేశము గలవారునైయున్న దౌష్టికులగు
ఆ జనులు సైన్యములకధిపతియగు యెహోవాకు అర్పణముగా

ఆయన నామమునకు నివాసస్థలముగానుండు సీయోను పర్వతమునకు తేబడుదురు.

దేవుడు ఆయన "నివాసస్థలము" నుండి మనుష్యుల వ్యవహారాలను కార్యకలాపాలను కనిపెట్టి చూస్తున్నాడు (4 వచనం). ఆయన కేవలం చూడడం మాత్రమే కాదు, ఆయన తీర్పుకూడా తీర్చుచున్నాడు. ద్రాక్షావనములను సేద్యం చేయువారు గనుక "తీగెలను" మరియు "లతాతంతులను" పీకివేయునట్లుగా వుంటుంది (5, 6 వచనాలు). అందువల్ల దేవుడు దుష్ట వ్యవహారాలను ఈ లోకంనుండి త్రోసివేస్తాడు. ఆ కాలమున "ఎత్తయినవారును నునుపైన చర్మముగలవారు" (7 వచనం) – అనగా ఈ ఐతియోఫియులు – ప్రభువు నొద్దకు "అర్పణముగా" సైన్యములకు అధిపతియైన యెహోవాకు, యింకా సీయోను పర్వతానికి కూడా తీసుకొనివస్తారు.

ఈ ప్రవచనాన్ని చదవడం ద్వారా ఎవరైనా ఒక విషయాన్ని చూడక తప్పదు సుమా! అదేమనగా, ఏడువందల సంవత్సరాల తర్వాత దేవుని ఆరాధించడానికి యెరూషలేముకు ప్రయాణమైన ఐతియొపీయుడైన అధికారిని చూడక తప్పదు (అపొస్తలుల కార్యములు 8:26–39). అతడు యింటికి తిరిగి వస్తూ యెషయా గ్రంథపు చుట్ట తెరచి చదువుచున్నాడు. అతడు చదువుచున్న వాక్య భాగం నుండి (యెషయా 53:7, 8), "యేసును గూర్చి ఆతనికి ప్రకటించెను" (అపొస్తలుల కార్యములు 8:35). ఆ ప్రయాణికుడు యేసునందు విశ్వాసమును కనబర్చుచు ఆయనను ఒప్పుకున్నాడు; బాప్తిస్మం తీసుకున్నాడు. ఎంతో సంతోషంతో తిరిగి వెళ్ళినాడు (అపొస్తలుల కార్యములు 8:36–39).

---

సూచనలు

[1]Terry Briley, *Isaiah,* vol. 1, The College Press NIV Commentary (Joplin, Mo.: College Press Publishing Co., 2000), 201. [2]J. Alec Motyer, *The Prophecy of Isaiah: An Introduction & Commentary* (Downers Grove, Ill.: InterVarsity Press, 1993), 161. [3]Quoted in John T. Willis, *Isaiah,* The Living Word Commentary on the Old Testament (Abilene, Tex.: ACU Press, 1980), 233. [4]James Henry Breasted, *A History of Egypt* (New York: Bantam Books, 1964), 504.

---

## వాక్య భాగాన్ని బోధించుట

**ఎడ్డీ క్లోయర్**

---

### ❖❖❖ దేవుడు మన ఒకే నావికుడు ❖❖❖
### (18:1–7)

అష్షూరుతో కలిసి యుద్ధం చేద్దాం. చేయికలపవలిసిందిగా యూదాను కోరడానికి ఐతియోఫియా దూతలను పంపించింది. అష్షూరుతో చేయికలపవద్దని ఆహాజుకు యెషయా సలహా యిచ్చిన రీతిగా అతడు ఐతియొఫియతో కూడా యూదా చేయికలపడం అనే సంగతికి యిష్టపడలేదు. ఐతియెఫియా నిర్ణయాలు తీసుకోడానికి అవకాశం యివ్వనే యివ్వలేదు. రాయబారులంతా తిరిగి యింటిముఖం పట్టాలని అష్షూరుతో దేవుడే యుద్ధం చేయడం చూడాలని వారితో అన్నాడు. ఇంకా యిలా అన్నాడు, "ఎపుడైతే సూచనలివ్వబడతాయో అప్పుడే

యుద్ధం చెలరేగుతుందని, చచ్చిన శవాలు చిందర వందరగా భూమిపై విసిరి వేయబడి విస్తారమైన కుప్పలుగా కనబడతాయి." అష్షూరీయులను ఓడించిన తర్వాత ఐతియోఫియులు యెహోవా వారికిచ్చిన విజయానికి సంకేతముగా ఆయనకు కృతజ్ఞతార్పణలు బహుమానాలు తీసుకొని వస్తారు.

ఈ చిన్న అధ్యాయం అర్థం చేసుకోవడం కష్టం కావచ్చు గాని దాని అర్థం ఎంతో సమర్థవంతంగా యుంటుంది. ఈ సంక్షిప్త ప్రవచనాత్మక సత్యాలు సూత్రాలు ఆత్మీయ యుద్ధ పోరాటానికి ఎంతో ఆధారంగావుంటాయి.

*1 సూత్రము: దేవుడే యుద్ధానికి సైన్యాధిపతి నాయకుడు తన ప్రజలు పోరాడాలి అనేది ఆయనకోరిక.* వాస్తవానికి ఆయనే తన ప్రజలకోసం యుద్ధం చేస్తాడు. ఆయనే గనుక తన ప్రజలను నడిపించినట్లయితే, వారు అవిశ్వాసులతో జోడుగా వుండకుండా ఆ అపాయం నుండి ఆయన కాపాడుతాడు, ఓడింపు అనే భయానకమైన మనస్థత్వాన్ని కొట్టిపారవేస్తాడు.

దేవుడే మనలను నడుపునట్లు ఆయనకు అనుమతివ్వాలి. ఆయన కేవలం మన విజయాలనే కాదు, మన యుద్ధాలను కూడా ఎన్నుకోగలడు.

*2 సూత్రము: యుద్ధానికి కేవలం నాయకత్వం వహించడమేకాదు, యుద్ధం ఎక్కడ చేయాలి, ఎప్పుడు చేయాలి అనేది కూడా ఆయనే నిర్ణయిస్తాడు.* సూర్యకిరణ కాంతులు ప్రాతః కాల మంచు కుంజాలను తరిమివేస్తున్న కొలది అదే కోతకు అదునైన సమయంగా సిద్ధమవుతుంది. అదే విధంగా దేవుడు అష్షూరీయులను తుడిచి పెట్టడానికి దేవుడు అదునైన సమయాన్ని నిర్ణయిస్తాడు. అదే విధంగా మన యుద్ధాల్లో కూడా సహాయం చేస్తాడు.

ఒకసారి ఒక కుక్క నక్క పోరాటానికి దిగాయి. కుక్కకు విజయం లభించింది. కాని ఆ ఒక్క విజయానికి ఆ కుక్క వెల చెల్లించింది. మనం గనక మనయుద్ధాలను పోరాటలను దేవుడే నిర్ణయించునట్లుగా చేసినట్లయితే, అప్పుడే మనం నిజమైన యుద్ధాలు చేస్తున్నట్లు గ్రహించగలం.

*3 సూత్రము: ఏదో కేవలం మన విశ్వాసాన్ని బలపరచడం వరకే దేవుడు మన శత్రువులను ఓడించడం లేదు కాని అది యితరులు కూడా తెలుసుకొని ఆయనను స్తుతించడానికే.* దేవుని యుద్ధ ప్రణాళికల వెనకే సహజంగా స్తుతి దాగి యుంటుంది. విజయం సాధించిన తర్వాతే ఐతియోఫియ తన స్తుతి యర్పణలు యెహోవాకు కొనితెస్తుంది, ఆయన నామాన్ని ఘనపరుస్తుంది. ఐతియోఫియా తనను ఆరాధించడానికి గల ఆధిక్యతను అవశ్యతను కలిగించాడానికి దేవుడు తన గొప్పతనాన్ని మంచితనాన్ని, ప్రోత్సాహకత్వాన్ని కనబర్చడం ద్వారానే యిది సంభవించగల్గింది.

దేవున్నెప్పుడు రెండవ స్థానంలో చూడలేము. ఇతరులు దేవునితో చేయి కలదలించినట్టయితే వారు తప్పక అలా చేయవచ్చు, ఆయన వారిని ఆహ్వానిస్తున్నాడు. మనం గనుక మన సేనా నాయకుని విడిచిపెట్టి రావాలనిగాని, యితరుల ప్రయత్నాలు అనుసరించవలెనని గాని, వారి నడిపింపుతో వారితో ఒక జట్టుగా ఉండాలని కోరబడినట్టయితే వెంటనే మనం నిరాకరించాలి: ఎందుకంటె దేవుడు మాత్రమే మన ఏకైక సైన్యాధిపతి నాయకుడు. ఆయన మనలను నడిపించువాడు, ఆయనే మనకోసం నిర్ణయాలు తీసుకుంటాడు మనకు కావలసిన విజయాలను అనుగ్రహిస్తాడు.